కుటీరలక్ష్మి

కనుపర్తి వరలక్ష్మమ్మ గారు

౧

కార్తీకమాసము ప్రారంభమై పదునాల్గుదినములైనది. సుధాకరుఁడు దినదినము కళాభివృద్ధి నందుచుఁ దనసాంద్రశీతల కిరణములచే జగజ్జనుల గడగడ వణకింపుచున్నాఁడు.

దివ్యసౌధములలో గాలి చొరకుండ గవాక్షములను తలుపులను బిగించుకొని యున్ని చొక్కాయలు తొడిగికొని పచ్చడములఁగప్పుకొని పానుపున విశ్రమించి మఱచి గుఱ్ఱుపెట్టి నిద్రవోవు ధనాఢ్యులకు శీతకాలమంతసౌఖ్యమైనకాలము లేదు. కాని పిక్కటింపుచలిలో నోడలు నింప బట్టలేక దట్టమైన కొంపలేక నల్లాడు బీదజనులస్థితి మాత్రము హృదయవిదారకముగ నుండును.

పేదలు సాధులు పథికులు నలమటించెడు నాశీతరాత్రివేళ రామలక్ష్మి కప్పుకొంతవోయిన చుట్టుగుడిసెయందుఁ దనయిరువురుబిడ్డల నొకతాటియాకులచాపపై నిరుప్రక్కలఁ బరుండబెట్టుకొని "అమ్మా! చలే" యని బిడ్డలరచినప్పుడెల్ల "నాచిన్ని యన్నలారా! నన్నుఁ గట్టిగా కౌఁగిలించుకొనుఁడు. ఈప్రపంచములో మీ కున్నదనమెల్ల నీ నిర్భాగ్యపుతల్లి యొక్కతయే గదా?" యని కన్నీరొడ్చుచు డగ్గుత్తికతోఁ బల్కుచు నవ్వారిగా వెడలుచున్నకన్నీటిధారల పైపైకల నద్దుకొనుచు నాగభీరశీతరాత్రిని వేగించుచుండెను. రాత్రి మూఁడుగంటలతిక్రమించినది. హోరు మని యీదరగాలి యెక్కువైనది. గోడకొత్తిగిలి పరుండినరామలక్ష్మికిని యామె బిడ్డలకును చంద్రు డభిముఖుఁడైనాఁడు. చల్లనియాచంద్రకిరణములు రామలక్ష్మిమీఁదను నామె యిద్దరుబిడ్డలమీఁదను సోకినవి. ఆయీదరగాలి కాచంద్రకిరణప్రసారమునకు చలి యెక్కుడైనది. చలిబాధకు తాళలేక రామలక్ష్మి చిన్నకొమారుఁడగు రంగఁడు "అమ్మా! చలే" యని పెద్ద కేక పెట్టెను. "కేకవేయకు నాయనా" యని రామలక్ష్మి యాబిడ్డను దగ్గరకు లాగఁ బోయినది. బిడ్డయొడలు కొయ్యవలె గట్టిగాఁ జేతికిఁ దగిలినది. అంత రామలక్ష్మి "అయ్యో! బిడ్డ కొయ్యలాగున్నాఁడే"మని యాతురతతో "రంగా, రంగా" యని రెండుమాఱులు గట్టిగా పిలచినది. రంగడు పలుకలేదు. రామలక్ష్మిగుండె లవిసిపోయినవి. "అయ్యో నాయనా! పలుకవేమిరా?" యని రామలక్ష్మి పెద్దగ నేడ్వసాగినది. తల్లి రోదనమునకుఁ బెద్దకొమారుఁడగురాముఁడుగూడ మేల్కొని"అమ్మా! యెందు కేడ్చుచున్నావు?" వనెను. "నాయనా! తమ్ముఁడు బిగిసికొనిపోయినాఁడు. మాటలేదు. ప్రాణమున్నట్లు లేదురా" యని రామలక్ష్మి యేడ్చుచుఁ జెప్పినది. ఇఁక నేమున్నది? తల్లి బిడ్డ లిద్దరు "రంగా రంగా" యని గొల్లున గోలెత్తినారు.

వీరిగోలవిని యిరుగుపొరుగుల నున్నవారి కెల్లరకు మెలఁకువ వచ్చినది. పాపము! రామలక్ష్మి యెందులకో యేడ్చుచున్నదని యంపటు పరుగెత్తుకొనివచ్చి "రామలక్ష్మీ! యెందు కేడ్చుచున్నావు?" యనిరి. "నాయనలారా! సంస్థానమునంటి సంసారము చితికిపోయి కడుపుకూటికిఁగూడ కష్టపడుచున్నను, వేలకువేలు సంపాదించువాఁడు పోయి యల్లాడుచున్నను, యిద్దరుపసులను పెట్టుకొని బ్రతుకవలయు ననుకొంటిని. వీరే నాభాగ్య మనుకొంటిని. ఆయదృష్టము లేకుండ దేవుఁడు కన్నులఁ గుంపబెట్టినాఁడు. కడుపునఁ జిచ్చుపెట్టినాఁ" డని రామలక్ష్మి రంగనిఁజూపి రోదనము చేయుచు చెప్పినది. "అయ్యో పాప" మని యంపటు రంగనియొద్దకుఁ బోయి పట్టి చూచిరి. "ఏమున్నది? కొయ్య!" చిన్నబిడ్డగుణమేమొ! రక్షచేసిన తెలివి వచ్చు"నని కొందఱనిరి. "పదేండ్లబిడ్డకుఁ జిన్నబిడ్డగుణమేమి"యని కొంద ఱామాట నాక్షేపించిరి. "ఆఁ! రావచ్చును. పదిరెండేండ్లవఱకు చిన్నబిడ్డగుణము వచ్చుట కల"దని కొందఱు సమాధానము చెప్పిరి. "అట్లయిన జుట్టతో రక్షచేయుద"మని యొకరు మోమునఁ జుట్ట నంటించఁబోవుచుండ నింతలో నొకముసలివాఁడు వచ్చి "యాబిడ్డకు రక్షచేయుచున్నా రెందులకు? మీకు మతి పోయినదా? ఒకవంక హోరుమను యీఁదరగాలి; ఒకచెంప జల్లుమని శీతకట్టు; పున్నమవెన్నెల; చల్లనిచాప; అడుగున ప్రక్కబట్టలేదు; పైన కప్పుకొనుబట్టలేదు; ఈరాత్రి చలియత్యధికముగా నున్నది; పాపము శీతగాలికి బిడ్డ బిగిసికొనిపోయినాఁడు. రక్ష వలదు. శిక్ష వలదు. రెండు తాటాకులు మంటవేసి బిడ్డశరీరము కాపు చేయుఁడు తెలివి వచ్చు"నని చెప్పెను. ముసలివాఁడు చెప్పినమాట నిజమని యంపటు నిశ్చయించిరి. వెంటనే నిప్పుచేసి యఱచేతులతో బిడ్డ యొడలు కాఁచిరి. అట్లొక్క పదినిముసములు కాపుచేయ పిల్లవానిశరీరము మెత్తపడెను. మఱి పదినిముసము లట్లే చేయ పిల్లవాఁడు కొంచెము కదలెను. అంత యానందముతో "రామలక్ష్మీ! నీ బిడ్డ బ్రతికినాఁడేడువవల"దని యూఱడించిరి. ఇంకఁ గొంచెము సేపునకు "అమ్మా! వేడిగా నున్నదేమే" యనుచు రంగఁడు కనులు తెఱచెను. "నా చిట్టితండ్రీ! బ్రతికితివా?" యని రామలక్ష్మి పట్టరానియానందముతో గుమారు నాలింగన మొనర్చుకొనెను.

౨

వేంకటస్వామి పితృపితామహుల కాలమునుండియు రంగులద్దకమే వృత్తిగా గలవాఁడు. వేంకటస్వామి తండ్రియగు రామస్వామియు నాతనితండ్రి యగు వీరాస్వామియు జీవితులై యున్నకాలమునందు వారివ్యాపారము చాల కొద్దిపాటిదై యుండెను. వారెప్పుడు కోస్తాబేరము చేసి యుండలేదు. తమ గ్రామమునందలి వర్తకు

లిచ్చిన నూలునకును వస్త్రములకును రంగు లద్ది మరల నావర్తకులకే యమ్మునట్టు యేర్పాటుతో నాయన వ్యాపారము చేసిరి. రంగులనుగూడ వారు ఏమి గ్రామవర్తకులయొద్దనే కొనుచుండిరి. వారి వ్యాపార మింత సౌమ్యముగ నుండుటను బట్టి గొంచెమో గొప్పయో లాభము వచ్చుటయే గాని యపారము లగు వ్యాపారనష్టములు వారికి గలుగకుండెను. పాడిపంటలతో నొప్పు నలిగినకాపురమును ప్రతిష్ఠతో వారికాపుర ముండెను.

తండ్రి మరణించు నప్పటికి వేంకటస్వామి యిరువదేండ్లయువకుడు. తన గ్రామమునందలి వైశ్యయువకులతోగూడ సమీపపురము నందు ప్రవేశతరగతి చదువుచున్నాడు. తండ్రి మరణింపగనే యేక పుత్రుడగు వేంకటస్వామి చదు వాగిపోయినది. తండ్రివ్యాపార భార మతనిపై బడినది. వైశ్యయువకుల సాంగత్యమువలన గలిగిన వాణిజ్యప్రియత్వముతోడను నాంగ్లభాషాభ్యాసమువలన గలిగిన స్వాతంత్ర్యభావములతోడను వేంకటస్వామి కులవృత్తి నారభించెను. వేంకటస్వామి వ్యాపారములో చేయిపెట్టగనే గ్రామవర్తకులయొద్ద రంగులుకొని వస్త్రములు పుచ్చుకొని రంగు లద్ది మరల వర్తకుల కొసంగి వారిచ్చెడుసొమ్ము గైకొనెడి కూలిపాటుపద్ధతి వేంకటస్వామికి రుచింపలేదు. బొంబయినుండి తానే స్వయముగ రంగులను బట్టలను తెప్పించి వేరువేరురంగుల నద్దించి యింపుగొల్పెడి తీరైనముక్కలను తీగలను నంచులను వేయించి తెలుగుసీమయందలి నలుదిక్కులకేకాక బొంబాయి హైదరాబాదు రంగూను సింహళము మున్నగు పరరాష్ట్రములకు గూడ నెగుమతిచేసి లాభము గడింపవలె నని వేంకటస్వామికి బుద్ధిపుట్టెను. వెంటనే వేంకటస్వామి కొన్నివేలు ఋణముతెచ్చి చేతులపాటు నెఱుగని యౌవనపు టుత్సాహముతో బొంబాయికివెళ్లి రంగులు బట్టలు వచ్చు నేర్పాటు చేయ సమకట్టెను. "నీవు చిన్నవాడవు; వర్తకములోనిమాయ మర్మము లెఱుగవు. ఇట్టి ఘనవ్యాపారములు వర్తకజీవులగు నావైశ్యులకే తగును గాని మనకు దగవని బంధుమిత్రులెన్నివిధముల జెప్పినను వేంకటస్వామి కప్పు డున్నవ్యాపారకాంక్షలో జెవి మూరలేదు. బొంబాయికివెళ్లి వేంకటస్వామి బట్టలదండ్లను రంగులును వచ్చునేర్పాటు జేసి యందుకొఱకు కాయావర్తకులకు గొంత సొమ్ము ధరావతు నిచ్చి వచ్చెను. బొంబాయి వెళ్లివచ్చిన తరువాత వేంకటస్వామి వ్యాపారకాంక్ష మఱింత ప్రబలమైనది. అప్పటి వర్తకుల కుబేరసంపద యాతని మఱింత మోహమున ముంచినది. ఐశ్వర్యవంతుడను కావలెనన్నచో విరివియైన వ్యాపారము సేయుటకన్న వేఱు మార్గము లేదని యాతడు నిశ్చయించెను.

వేంకటస్వామి బొంబాయినుండి రాగానే గ్రామము నలుపల నున్న తమకాలీదొడ్లలో పెద్దపాకలు వేయించి బందరు నెల్లూరు కాకినాడ మధుర మున్నగు పట్టణములనుండి చక్కనిరంగుల నద్దుటయందును చుక్కలు కట్టుటయందును, సొగసైన యంచులను కమ్ములను వేయుటయందును నిపుణులైన పనివారల రప్పించి బొంబాయినుండి వచ్చినరంగులతో వస్త్రములతో వ్యాపారము సాగించెను.

ఒక్కసంవత్సర మగునప్పటికి వేంకటస్వామిగారి రంగుబట్టలు దేశమంతట ప్రసిద్ధికెక్కినవి. "చిఱిగి ముక్కలైనను వెన్నుమా యని వన్నె తగ్గని పక్కారంగులు, సన్నని బట్టలు, సరసమైన ధరలు" అను పత్రికలలోని పెద్దపెద్దప్రకటన లాతని పేరును మఱింత వ్యాప్తిపఱచినవి. అనేకవస్తువులు పత్రికలయందు ప్రకటించినయోగ్యతకు దగి యుండవు. కాన పత్రికాప్రకటనములన్న లోకులకు విశ్వాసము లేదు. కాని వేంకటస్వామి గారిరంగుబట్టలు పత్రికలయం దెంతపృథముగ ప్రకటింపబడెనో యంత మంచివిగనే యుండెను. మాయరంగులు విపరీతపుధరలు యిత్యాదిమోసపుక్రియలు లేకుండ నుండెను. అందువలననే ప్రజలకును వర్తకులకును గూడ యాతనియందు విశ్వాసము కుదిరినది.

అతనిఋజువర్తనమే యాతనికి లాభము చేకూర్చినది. వేంకటస్వామి తెచ్చినఋణము తీఱిపోయినది. తొలునాళ్ల వేంకటస్వామి వ్యాపారసంఘమునుజూచి వెక్కిరించినవారు ముక్కుపై వ్రేలిడికొని యక్కజపడున ట్లాతనివ్యాపారము శుక్లపక్షచంద్రునివలె దినదినాభివృద్ధిని గాంచినది.

3

పదిసంవత్సరము లీరీతి నేకశక్తితో వ్యాపారము సాగినది. వేంకటస్వామి యంచు సన్నపు వారిరంగుబట్టలు జగత్ప్రఖ్యాత మైనవి. అయిదువేలఋణపురూకలతో "నష్టము సిద్ధము నష్టము సిద్ధము" అను ప్రజాశీర్వాదముతో నారంభించిన వేంకటస్వామివ్యాపారము, ప్రాంతప్రాంతమునందలి పల్లెపట్టణముల ప్రాకిపోయినది. ప్రతిసంవత్సరాంతమునను, ప్రతివిలాసపురుషునిశరీరమునను వేంకటస్వామి గారి రంగుబట్టలే రాణించినవి.

వ్యాపారము కూడిబెచ్చిన విత్తమున కేమి కొదువ? వేంకటస్వామి సకలైశ్వర్యశోభితుడైనాడు. అతని పురాతనపు పెంకుటిల్లు మూడంతస్థులగొప్పసౌధ మైనది. పట్టుసోఫాలు, నిలువుటద్దములు, పట్టెమంచములు, తూగుటుయ్యెలలు, బల్లలు, కుర్చీలు, వెండిపాత్రలు, బొంబాయి చెన్నపురి మున్నగు పట్టణములనుండి తెచ్చిన వింతవింతలైన విలాసవస్తువులు మున్నగుసంపద్విలాసనాగరికపురికరములతో వేంకటస్వామిమేడ నిండిపోయినది. గృహశోభయే యింతయైశ్వర్యవిరాజితమై యుండ నిక భార్యాబిడ్డల యలంకారములను గూర్చి వేఱ నుడువ నేల?

వేంకటస్వామి యిప్పుడు పెద్దషాహుకారు. అతని విశాలమైన కచ్చేరిసావడిలో యిద్దరు గుమాస్తాలు యెప్పుడు పెట్టెలను ముందుపెట్టుకొని కూర్చుండి వ్యాపారసంబంధములగు వ్రాతకోతల నిర్వహించుచుందురు. వేంకటస్వామి వ్రాతబల్లయొద్ద కుర్చీలోగూర్చుండి గుమాస్తాలడిగినవ్యవహారవిషయములకు దగినయుత్తరముల నిచ్చుచు తన్ను జూడవచ్చిన పెద్దమనుష్యుల నుచితరీతి సత్కరించి సంభాషించుచు తన్నుసందర్శింపవచ్చిన యాచకబృందములయథోచితదక్షిణలదనుపుచు గాలమును గడుపుచుండును. పలుకుబడిని బట్టియు భాగ్యమునుబట్టియు నిటీవల కొన్నిస్థానికాధికారములు వేంకటస్వామికి లభించినవి. [illegible]

ముగాఁ దనకు లభ్యమైన యధికారపదవులను నిక్కముగ ప్రజాసమ్మతముగ నిర్వహించుచు వేంకటస్వామి ప్రజాగౌరవమును బడయుచుండెను.

రామలక్ష్మి వేంకటస్వామికిఁ దగినపత్ని. నాతిదనము మెత్తమెత్తన మామబిడ్డ లగుటచేతనో యిద్దరికి స్వభావమునందుగూడ సామ్యమున్నది. వేంకటస్వామి యెంతటిఋజువర్తనుఁడో, రామలక్ష్మి యంతటిఋజువర్తన గలది. వేంకటస్వామి యెంతటిసరళస్వభావుఁడో రామలక్ష్మి యంతసరళప్రవర్తనను గలది. వేంకటస్వామి యెంతటిసహనశీలుఁడో రామలక్ష్మి యంతటిసహనశీల.

అన్నాతురుల కీయింట నన్నము దొరకకున్నను, రామలక్ష్మి యింట దొరకును. శిశువుల కీయింటఁ జాలలభ్యమైనను రామలక్ష్మి యింట బొజ్జనిండును. రామలక్ష్మియింట బాసలతో పాడి. వచ్చిన వారికెల్ల రామలక్ష్మి లేదనకుండ మజ్జిగ పోయించును. అన్నివర్ణముల వారు, ఒక మజ్జిగయే కాదు, ఉపయము లేదనక యెన్నియెన్నో విధముల సహాయమును రామలక్ష్మివలనఁ బడయుచుందురు. ఈరీతి నాలేఁబ్రాయపు దంపతులు తులలేని సిరిసంపదలచేతను, ఇంతటి సంపద యున్నను గర్వముచే ప్రలోభముచే మొక్కవోని సుగుణసంపదల చేతను పౌరుల కత్యంతప్రేమాస్పదులై విరాజిల్లుచుండిరి.

౪

మఱి రెండువత్సరములు గడచినవి. ౧౯౧౪ సంవత్సరము వచ్చినది. ఐరోపాలో ఘోరమైన సంగ్రామ మారంభమైనది. సూఁది గుండీ మొదలయిన ప్రతిచిన్నవస్తువునకుఁ గూడ పరదేశములపై నాధారపడియున్న హిందూదేశములోఁ బ్రతివస్తువునకు ధర పెరిగిపోయినది. ముఖ్యముగా జర్మనీలోఁ దయారగు రంగులకును మాంచెస్టరు, లాంకషైరు పట్టణములలో తయారగు వస్త్రములకును విపరీతముగా ధరలు పెరిగినవి. రూపాయి కాఱుగజము లమ్మిన మల్లుగుడ్డ యొక్కగజ మైనది. ముప్పదిరూపాయ లమ్మిన రంగుపీపా మూఁడు వందల రూపాయ లైనది.

పెద్దపెద్దవ్యాపారములలో విపర్యాంతరములు తప్పవు. వచ్చిన భోగి, పోయినజోగి. రెండేపద్ధతులు. ఈరెంటికిని తాళుకొని తట్టుకొని నిలువబడే సమర్థతను గలిగియుండవలెను. వేంకటస్వామి యాకస్మికముగా సంభవించిన యీధరలప్రమాదము విని నిశ్చేష్టుఁడైనాఁడు. మూఁడుసంవత్సరములవఱకు నొకేధరలకు రంగుబట్టలను సందిచ్చునట్లు బొంబయివర్తకులకు వేంకటస్వామి ప్రామీసుచేసియున్నాఁడు.

వర్తకులందఱు మొత్తము వేంకటస్వామికి ధరావతుసొమ్మునుగూడ చెల్లించియున్నారు. కాన రంగు లెంతప్రియపుధరలకుఁ గొన్నను వేంకటస్వామి వెనుకటిధరలప్రకారమే రంగువస్త్రములను వర్తకులకుఁ జెల్లించి తీరవలెను. ఈ స్థితిఁ దలఁచినప్పుడు వేంకటస్వామి గుండె గుభేలు మన్నది. కాని యిట్టి యొప్పుదలలె బట్టలవర్తకులవల్ల తానుగూడ పొందియుండుటచే రంగు లెక్కువధరలకు గొన్నను బట్టలు పూర్వపుధరలకే వచ్చునుగదా. లాభము లేకపోయినను నష్టము లేకుండ వ్యాపారము సాగవచ్చునని వేంకటస్వామి కొంతధైర్యము పొందెను. ఎప్పటియట్లు వ్యాపారము సాగుచుండెను.

కాలము ప్రతికూలముగా నున్నప్పుడు అనుకొనిన విషయము లనుకొనినట్లు జరుగవు. వేంకటస్వామి రంగు లొక్కటియే గదా నేను ప్రియముగఁ గొనవలసినది. బట్టలు పూర్వపుధరలకే వచ్చును కదా యనుకొనెను గాని రంగులు ప్రియ మనుకొనినదానికంటె యనేకరెట్లు ప్రియమైనప్పుడు ఆతని వ్యాపారము నష్టము లేకుండ నేరీతి సాగును? మహాప్రచండ ప్రవాహమునందు యథేచ్ఛముగా విహరించుచున్న వేంకటస్వామి వర్తకపుఁబోడకు క్రమక్రమముగా నవరోధ మారంభమయ్యెను. సంగ్రామతీవ్రతవలన నానాటికి పెక్కువయుచుండు ధనహాని యింకెట్లుండును? జలము కొంచెమైన పడవ యేరీతి నడచును? కొన్ని మాసములనుండి వేంకటస్వామి మనసున మనసు లేదు. ఒకటేవిచారముగ దీర్ఘాలోచనము చేయుచున్నాఁడు.

ఈదెబ్బతో వేంకటస్వామి యధఃపాతాళమునకుఁ ద్రొక్కఁబడినట్లే యని యాతని యైశ్వర్యమునుజూచి సహింపలేని ప్రతిపక్షు లానందించుచున్నారు.

పాపము! వేంకటస్వామి కెంతకష్టము వచ్చినదని యాతని శ్రేయోభిలాషు లగుమిత్రులు విచారించుచున్నారు.

శివుఁడు తనవాఁడైన చిల్లరదేవుళ్లతో నేమి పని? కాని శివుఁడే ప్రతికూలుఁడైనాఁ డిప్పుడు వేంకటస్వామికి.

వేంకటస్వామి తెలివితేటలు గలమనిషి. వ్యాపారమర్మము లాతఁ డెఱిఁగినట్లు కొందఱైన యెఱుఁగరో యెఱుఁగఁడో యని భావింపవలసినంతవాఁడు.

విదేశరంగులవ్యాపకముచే నశించిపోయిన నీలిమందు ఉత్పత్తిని రంగులు లేక సంకటపడుచున్న యీతరుణమునందు పునరుద్ధరించుట చేత కొంచెము లాభముండునేమో యని వేంకటస్వామి కొకయూహ దోఁచినది. ఈరంగుమూలమున దనయద్దకపు వ్యాపారము నిరంతరాయముగ సాగింపవచ్చునేమోయని వేంకటస్వామి యాలోచించినాఁడు. సరేననుకొనినాఁడు. పూనుకొనినాఁడు. కాని యెన్నియెత్తు లెత్తినను యెన్నిపాట్లుపడినను వేంకటస్వామి వ్యాపారమునకుఁ బూర్వపు పోఁడిమి రాలేదు.

౫

వైశాఖమాసము సగము చెల్లినది. ఎండలు బహుతీక్ష్ణముగా నున్నవి. నాలుగుగంటలైనను బయట మొగమును బెట్టనీయుట లేదు. మంటలఁ గ్రక్కుచున్నది నాఁటియెండ. నిప్పులఁ జెరుగుచున్నది నాఁటిగాడ్పు. ఇట్టి భయంకరపుటెండలతో వేచుచున్న యొక్కనాఁటిపగలు మూఁడు గంటలవేళ సుందరమైన తనసౌధమునందు తనపడకటిగదియందలి ద్వారములకును గవాక్షములకును వట్టివేళ్ల తడికలను గట్టించి యెడ తెగకుండ చల్లనినీళ్లచేఁ దడిపించుచు వానినుండివచ్చు శీతలసమీరములకు హాయిహాయియనుచు కూజానీళ్లతో గ్రుక్క దడుపుకొనుచు తాళవృంతముతో స్వేదనివారణము చేసికొనుచు వేంకటస్వామి తనపట్టెమంచ

ముపైఁ బరుండి యెద్దియో యాలోచించుచుండెను. రామలక్ష్మి తల్పమీఁదనే చిఱిచాపపై పైడేండ్లవాఁడగు పెద్దకొమరుని నిద్రపుచ్చి రెండేండ్లవాఁడగు చిన్నకొమరుఁడు నిద్రపోకుండుటచే నెండలోనికి పోకుండ నొడిలోఁ గూర్చుండఁబెట్టుకొని ముద్దులాడుచుండెను.

ఇంతలో సెనహితో గబగబ మేడ మెట్లెక్కి లోనికి వచ్చుచున్నట్లు చప్పుడయ్యెను. ఎవరువచ్చుచున్నదని మాచుటకై రామలక్ష్మి బిడ్డను చంకనిడుకొని లేచి నిలువబడెను. ఆలోచనాక్రాంతచేతస్కుఁడై యున్న వేంకటస్వామియుఁగూడ యాసనికిలేచి మంచముపైఁ గూర్చుండెను.

ఇంతలో ఆగుమాస్తా రంగనేవచ్చినాఁడు. భోయభోయన నేడ్చుచు "అయ్యా మనయాడ్డక ఫుగొట్లను నిప్పు ముట్టుకొన్నది. భయంకరముగా మండుచున్న" దన్నాఁడు. "ఆఁ-ఆ-ఆ-గోదునుట్టుపై రోకటిపోటా?" యని వేంకటస్వామి పఱుపుమీఁద నొఱిగినాఁడు. అయ్యో! యని రామలక్ష్మి నేలఁ గూలినది.

ఉపచితశైత్యోపచారములచే నిర్భాగ్యురాలగు రామలక్ష్మి యసువులు నిలిచినవి! భాగ్యశీలుఁడగు వేంకటస్వామి యసువు లెగిరిపోయినవి!

నడికప్పు నంటఁబెట్టిన మల్లుతోనులదెండ్లు నూలుదిండ్లు రంగు బట్టలదెండ్లు దొంతరలు తీర్చిపెట్టిన రంగుపాయిల సహితముగా భగభగమని విన్న నంటుడుమంట లెగసి యుద్దకపుగొట్లు భస్మావశేషమైనవి. ఎంతటివిషాదసంఘటనము.

"అయ్యో! అర్థము ప్రాణము ఒక్కమాఱే పోయినదే" యని రామలక్ష్మి యొక్కతెయే గాదు—గ్రామమంతయు యాబాలగోపాలమొక్కవిధము విలపించినారు. మానవుని భోగభాగ్యములును ప్రాణముఁగూడ యెంతక్షణభంగురమో వేంకటస్వామిజీవితము వెల్లడించినది. ఐహికైశ్వర్యములను గాంచి గర్వించెడి మందమతులీవృత్తాంతమును జూచి కన్నులు తెఱచెదరు గాక.

౬

రావలసిన బాకీ లున్నవి. ఇయ్యవలసిన బాకీ లున్నవి. చేబదులుగా యిచ్చినవియున్నవి. ప్రామిసరీనోటులముగాఁ దెచ్చినవియున్నవి. చెల్లించినఫిరావతు లున్నవి. చెల్లింపఁగావలసినఫిరావతు లున్నవి. దేశమంతట నీవిధముగా వ్యాపారమును వలనుపఱచినట్లుపఱచి వేంకటస్వామి జీవము వదలినాఁడు.

అనాథ, అబల. భర్తృవిహీన దుఃఖముతో భాగ్యవినాశనదుఃఖముతో నల్లాడుచున్నది. పాపము! రామలక్ష్మి యేమిచేయగలదు? తనయులఁ జూడఁబోయినఁ గన్నులు తెఱవని పసిపాపలు. వేంకటస్వామి యాస్తికి రక్షకు లెవరు?

బొంబాయివర్తకు లతి తెగునగలవారు. వేంకటస్వామి చచ్చినవారముదినములకే వచ్చి తట్టఁబుట్ట బయటవేసినారు. అసూర్యంపశ్యయగు రామలక్ష్మిని యామెముద్దుబిడ్డలతోఁగూడ ముంగిలి కీడ్చినారు. తోటలమీఁదను దొడ్లమేడలమీఁదను మిద్దెలమీఁదను దండయాత్ర సాగించినారు.

ఈభీభత్సప్రవర్తనములో రామలక్ష్మికి "నా" యన్నవారు లేకపోయినారు. అదియేమి పాపమో? వేంకటస్వామికి రామలక్ష్మికిఁగూడ తల్లిదండ్రులుగాని తోడఁబుట్టినవారుగాని లేరు. రామలక్ష్మికి సవతియన్న యొకఁడున్నాఁడుగాని యాతఁడు కర్షకుఁడు. వ్యాపారవ్యవహారము లెఱిఁగినవాఁడు కాఁడు.

ఇరుగుపొరుగున దాఁచినసామాను లక్కడేయంతర్ధానమైనవి. బంధువులయింట దాఁచిన నగలు న్యాయము లక్కడే యంతరించినవి. ఆగుమాస్తాబృందము, ఆమిత్రవర్గము, ఆబంధుబలగము! యేమయిరో! ఒకరు వాకిలిలోనికి వచ్చి పలుకరించువారు లేరు. ఈవిపత్సమయములో మొదటినుండి వేంకటస్వామి యొద్దనుండిన పాపనగుమాస్తాలు చేఁజిక్కినసొమ్మును కబళించుటయే గాక వేంకటస్వామి యాస్తిపాస్తులజాడలు చెప్పి ఋణదాతలలనఁ బారితోషికములనందిరి. స్వామిద్రోహమన్న నిట్టిదియే గదా!

పర్యవసాన మేమి యన? రామలక్ష్మి యామెయిద్దఱుబిడ్డలు తప్ప వేంకటస్వామికి సంబంధించిన దేమియు మిగులలేదనియే చెప్పవచ్చును. ఆతనిభాగ్య మెంతత్వరితముగ నభివృద్ధి నందెనో యంతకు లక్షరెట్లు త్వరితముగ నశించిపోయినది.

ఇట్లు సర్వము వమ్మైపోవ చేత రాగిడబ్బు లేక రామలక్ష్మి యల్లాడుచుండ నొక్కసత్యసంధుఁడు రూపాయిలు మూటగట్టుకొని వచ్చి "యమ్మా! నీపెనిమిటి నాకుమారుని వివాహమునిమిత్తము డబ్బులేక కటకటం బడుచుండ నైదువందలప్పునిచ్చెను. ఆమహనీయుఁడు నావల్ల ఋణపత్రమునైన వ్రాయించుకొనలేదు గాని నేనుమాత్రము దానిని ఋణముగానే పరిగ్రహించితిని. ఆయన యుండఁగానె యీపైకమిచ్చుప్రాప్తము నాకు లేకపోయినది. కాని నీకాఁపురమిప్పుడు చితికిపోయినది. కాని యీయవసరకాలమున నాయీ లెక్కకమునైన సాయపడినచో ఆయన చేసినయుపకారమునకు నాకృతజ్ఞతను గొంతయైనఁ జూపినవాఁడ నగుదును. అని వడ్డితోఁగూడ నైనరయునిమిది నందలు రామలక్ష్మిచేతఁ బెట్టెను. రామలక్ష్మికి రావలసిన యనేక బాకీలలో నచ్చినసొమ్ము యీయెనిమిదివందలే. రామలక్ష్మి యాసొమ్మును తనకు రావలసిన ఋణపుసొమ్ముగా గాక మహాదానముగాఁ బరిగ్రహించెను.

తనచేఁజిక్కిన యా యెనిమిదివందలలో రామలక్ష్మి యొకనూరు రూప్యముల కొక చిన్నస్థలమునుగొని మఱియొక నూరు రూప్యముల కొకపూరిగుడిసెను యింటికి గావలసిన చెంబు, తప్పెల, పప్పు, బియ్యము గొనుక్కొని యాకుటీరములోఁ బ్రవేశించెను. మిగిలినరూక లొకసజ్జనుని నమ్మికొని యాతనిచేతఁ బెట్టెను.

౭

ఐరోపా మహాసంగ్రామ కారణమున హిందూదేశమున నన్నవస్త్రాదుల కేర్పడిన మహాక్షామమువలన బీదలు పడ్డయలజడి యింతయంత కాదు. రూపాయకు మూఁడుసేర్ల గింజలతోఁ బొట్టగడుపుకొనుటయే కష్టమైన జనులకు బట్టగూడఁగొనుట మహాదుర్భరమైనది.

పేలికలుకట్టినవారు, చాపలు చుట్టినవారు, పట్టాలు కట్టుకొన్నవారు నైన బీదజనులు మహాయాతన ననుభవించిరి.

ఈదుస్థితిలో మహాభోగము లనుభవించిన రామలక్ష్మియు నామె బిడ్డలును అనుభవించిన కష్టములు వర్ణనాతీతములు. ఇద్దరు బిడ్డలును తల్లియు తినవలసినప్పుడు పదార్థము దినములలో నాల్గుమూరు లున్నను యెన్నాళ్లు వచ్చును. అతిగారాబముగఁ బెరిగిన పిల్లలు అశక్తులు. అదికావలె నిదికావలెనని తల్లిని పీడింతురు. పాపము రామలక్ష్మి కన్నీళ్లతో; "నాయనా మనకివి లే"వని యతిమాలి చెప్పును.

రామలక్ష్మి సుకుమారి; యభిమానవతి; ఇతరులచే జేయించుకొనుటయే గాని తాఁ జేసి యెఱుఁగదు. ఇతరులకుఁ బెట్టుటయే గాని తా నితరుల నడిగి యెఱుఁగదు. అట్టిమానవతి యితరులను యాచించుట యెంతకష్టము. అయినను కానికాలము వచ్చినది. కడుపు ఘనమెఱుఁగదు. లేమి సిగ్గెఱుఁగదు. ఏపాటుయినపడి తన్ను తన బిడ్డలను కాపాడుకొని తీరవలెను. రామలక్ష్మికష్టములు నారువంపల యూప్యములతో నొకటిన్నర వత్సరము గడచినది. అప్పుడా రామలక్ష్మి పూవు లమ్మిన యూర కట్టె లమ్మెనన్న సామ్యమున నేదో యొకపాటు పడవలసి వచ్చినది. రామలక్ష్మి యిప్పుడు గత్యంతరము లేక సంజచీకటిలో యిద్దరు ముగ్గురు గృహిణులయిండ్లకేగి "యమ్మా మీకు పిండివిసరిపెట్టెదను. రవికలు కుట్టిపెట్టెదను. నాచేత నైనది నీకొటిపని చేయించుకొని నన్నును నాబిడ్డలను కాపాడుఁ"డని ప్రార్థించెను. పాపము రామలక్ష్మి యైశ్వర్యమును కండ్లారఁ జూచిన యాగృహిణులకు రామలక్ష్మి వేడికోలు జాలిఁ గలిగించెను. అట్లే యని వారు సమ్మతించి తమపనులను రామలక్ష్మి కిచ్చి చేయించుకొనుచుఁ దగుమూల్య మిచ్చుచుండిరి.

రామలక్ష్మియు నామెబిడ్డలయు గుడ్డలుగూడ చిఱిగి పేలికలై పోయినవి. గుడ్డలుకొనుటకు రామలక్ష్మియొద్ద పైక్కెది? భుక్తిగడచుటయే దుస్తరముగ నుండ వస్త్రము లెట్లువచ్చును? పైపెట్టు కార్తీకమాసాగమమునఁ గురిసిన విపరీతపువాన గాడ్పులకు రామలక్ష్మి గుడిసెమీఁది యాకులు కొన్ని యెగిరిపోయినవి. కప్పించుటకు రామలక్ష్మికి సామర్థ్యమున్నదా? పాపము అందువల్లనేగదా రామలక్ష్మిబిడ్డ యట్లుబిగుసుకొనిపోయెను. పాఠకులారా! ప్రథమ ప్రకరణవృత్తాంతము జ్ఞాపకము లేదా?

౭

రామలక్ష్మితనయుఁ డట్లుబిగుసుకొనిపోయిన మరునాటి యుదయము రామలక్ష్మి పెందలకడనే లేచి బిడ్డలిద్దరకింతయన్నము వండి పెట్టి రాత్రి జరిగినవృత్తాంతమును బిడ్డలు కప్పుకొనుట కొక్కగుడ్డముక్కయైన లేని తమదురవస్థను దలపోయుచు "బిడ్డల కొక్కదుప్పటినై కొనవలెనన్న నాకడ యెఱ్ఱని యేగాని లేదు. కొనకపోయిన నీమాయ చలికి బిడ్డలయసువులు దక్కునట్లు లే"దని దుఃఖింపుచు లేని సత్తువతో కూలిపిండి విసరుచుండెను.

కూలికి నాలికిఁ బోవ యభిమానించి చేయుపనియే కాని పిండి విసరుట యెంతకష్టమైనపని? మఱియు దానివలన వచ్చుకూలిగూడ యత్యల్పమే! బలహీనురాలగు రామలక్ష్మి యుదయముమొదలు సాయంత్రమువఱకు విసరినను రెండుశేర్లగింజలకన్న నెక్కువ విసరలేదు. రెండుశేర్లకు కూలి యొక అణా. రవికకుట్టినందుకు నంతియే కూలి; సాదారవికకు కర్ధణా; గంజీరవికకు కణా; చిన్నకొక్కాయ కణా. అహోరాత్రములు పనిచేసినను దినమునకు రెండణాలకన్న నెక్కువ రాదు. మూఁడణాలరాబడియైన లేదు. మూఁడుకడుపులు నిండవలెను మూఁడుదు! ఎంత దుఃస్థితియో?

రామలక్ష్మి యట్లు పిండివిసరుచుండ వీధి నేదియో దెబ్బ కొట్టినట్లు సడియయ్యెను. రామలక్ష్మి తనదుఃఖములో నాచప్పుడువాని హెచ్చరిక యెట్టిదో గమనింపలేదు. అంత వాకిట నాడుకొనుచున్న రామలక్ష్మి బిడ్డ లిరువురు "అమ్మా-కాగితం-కాగితం-నేను దెచ్చుకొన్నాను-నేను దెచ్చుకొన్నా"నను చుఁ జెఱియొక కాగితమును చేతఁ బట్టుకొని గంతులువేయుచుఁ దల్లియొద్దకు వచ్చిరి. ఎట్టి దుస్థితిలోనైనను బిడ్డలముఖసందర్శనము తల్లులకు సంతాపనివారకమేగదా! సంతోషముతో వచ్చినబిడ్డను జూచి రామలక్ష్మి యొకింత యానందముతో "రంగా! నీ కాగితము నాకుఁ జూపవా? నేను నీకు అమ్మను గాదూ" యని లాలనతోఁ బలికెను. "అన్నయ్య యివ్వరాదేమి?" అని రంగఁడు బుంగమూతి పెట్టుకొని కాగితమును గుండెలకదుముకొని ముద్దుగాఁ బలికెను. "ఇదిగో అమ్మా! నాకాగితము ముందుగా చదువు" మని రాముఁడు తల్లిచేతిలో తనకాగితమును పెట్టెను. అయితే నా కాగితమును ముందుగాఁ జదువుమని యలిగినరంగఁ డన్నకాగితమున కడ్డుపడెను. రంగని రమణీయపు చెయిదములకు సంతోషితస్వాంతయై రామలక్ష్మి రంగని నక్కునఁ జేర్చి "రంగా! యెంత కొంటెవురా" యని తనివిదీర ముద్దాడెను.

రామలక్ష్మికి చక్కగాఁ జదువువచ్చును. కొడుకులు తెచ్చిన ప్రకటనకాగితములను జదివి ఈ గృహలక్ష్మి నాదారిద్ర్యనివారణ కేమయిన తరణోపాయ మగునేమో యనుకొనెను.

౮

అది ౧౯౨౦-౨౧ సంవత్సరము. ఆంధ్రదేశమున సహాయనిరాకరణోద్యమము మహావిజృంభణస్థితిలో నున్నది. ఎక్కడచూచిన ఖద్దరు సంఘములు! ఎక్కడచూచిన నేతపరిశ్రమాలయములు! ఎక్కడచూచిన మధుపాననిషేధకప్రయత్నములు! ఎక్కడచూచిన జాతీయపాఠశాలలు! ఎక్కడచూచిన స్వదేశీసంతలు! సభలు! ఏయింట చూచిన రాటములు! కదుళ్లు, ఏవులు, యేకులు, ప్రత్తి, ఎక్కడవిన్న నిదే ముచ్చట.

దేశవ్యాప్తమైన యీయుద్యమము రామలక్ష్మిగ్రామములో మాత్రము ఎందుకుఁ బ్రవేశింపదు? ఆగ్రామములోఁగూడ నొకజాతీయోపసంఘము స్థాపింపఁబడినది. ఒకజాతీయపాఠశాల పెట్టఁబడినది. ఒక్కఖద్దరుపరిశ్రమాలయము నెలకొల్పఁబడినది. ఆపరిశ్రమాలయమువారే రాటమును గూలికి వడుకువారెల్ల మాకుఁ దెలియఁబఱచిన రాటమును యేకులను ఇంటికి మేమే తెచ్చియిచ్చి వడికిననూలునకు వీసెకు రూపాయి పావలాకూలి నిచ్చి తీసికొని పోవుదుమనియు, ఆకుగూడ బోసి యిచ్చినవారికి మఱి యొకపావలా యెక్కువకూలి నిచ్చెద మనియు,

నూలుసన్నమునుబట్టియుండఁ గూలి హెచ్చు యిచ్చెదమనియు, మంచి ముగా నూలువడుకుటను నభ్యసింపఁగోరిన మాస్వంతఖర్చులతో బంపి నేర్పించెదమనియు, మానవముగా గృహములందే యుండి జీవనము చేయఁదలఁచు పేదస్త్రీలకు రాట్నము కొనిచ్చి బంగారమువంటి యుపాయమును గల్పించుచున్నామనియు నూరంతయు చాటించిరి. ఆవిషయములనే చిన్నకాగితపుముక్కలపై నచ్చొత్తించి యూరంతటను పంచిరి. మనరామలక్ష్మి తెచ్చినది యాప్రకటనకాగితములనే. రామలక్ష్మి యాకాగితములను జూచి పగలెల్ల పాటుపడినను నాకు బేడడబ్బులకన్న నెక్కువ వచ్చుట లేదు. ఈరాట్నము వడుకుటవల్ల నామాత్రము రాకపోదు. మఱియు నీరాట్నమును వడుకుట మొదలుపెట్టితినేని యింటింటికిఁ బోయి గింజలు తెచ్చి పిండివిసరి మళ్లీ వారికిచ్చి వచ్చు శ్రమయైన తీరిపోవును. అంతియేకాక యేరాత్రియో శ్రమపడి మఱి వీలైనచో యేకులు వడుకుచునేని రెండుబట్టలు గూడ నేయించుకొనవచ్చును. కాన ప్రయత్నించిచూడ దను గాక! అని రామలక్ష్మియీరీతి యోచించి యొకకాగితపుముక్కపై తాను రాట్నమును వడుకుటను నేర్చుకొనసిద్ధముగా నుంటిని గాన నేర్పుమనిషిని రాట్నమును యేకులను పంపఁ బ్రార్థించుచున్నానని వ్రాసి రామునిచేతఁ బరిశ్రమాలయమున కంపెను.

మఱునాటియుదయము రాట్నమును ఏకులను తీసికొని రెడ్డి కోటమ్మ రామలక్ష్మికుటీరమునకేతెంచెను. రామలక్ష్మి యాస్త్రీ యొద్ద పదిదినములు రాట్నమువడుకుటను నేర్చుకొనెను. రాట్నముపై చేయివేసిననాఁడె రామలక్ష్మికి దారము తీయుట వచ్చెను. పదిదినముల యభ్యాసముతో రామలక్ష్మికి వడుకుటలో మంచి కౌశల మేర్పడినది. పరిశ్రమాలయమువారు రామలక్ష్మి వడకినసన్నని నూలును చూచి సంతసించి "అహమ్మదాబాదులో దేశీయమహాసభా సందర్భమున జరుగు ఖద్దరుప్రదర్శనమున మీనూలును ప్రదర్శించెదము గాన ఈరెండుమాసములును చక్కని నూలును తీయుటకుఁ గృషి సల్పు"డని కబురంపిరి. రామలక్ష్మి యుత్సాహముతో రాట్నమును వడుకుటను సాగించెను. పరిశ్రమాలయమువారు రామలక్ష్మినూలున కెక్కువ మూల్య మిచ్చి తీసికొనుచుండిరి. బిడ్డల నిద్దరను జాతీయపాఠశాలలలో చదువుకొనుట కంపి ఆ యింట నాయింట గింజలు తెచ్చి పిండివిసరుశ్రమ తీరిపోవుటచే రామలక్ష్మి నిరంతర మింట గూర్చుండి విధివిరామము లేక నూలు తీయుచుండెను. ౧౦

నాఁడు పండువులలోఁ గెల్లఁ గడపండువగు సంక్రాంతిపండుగ మన తెలుఁగుసీమలో సంక్రాంతి పండుగ చాల సంతోషప్రదమైనది. సంవత్సర మెల్ల పాటుపడిన కృషీవలుఁడు పంట నింటికిఁ జేర్చి తన పాటుఫలమును కన్నులార జూచి యానందించునది యీ పండుగ సమయముననే, అన్ని పండువులలో యన్నమునకే మనసుపడెడు పేదజనులు కడుపు నిండ భుజించునది. యీ పండుగకే వేలు గల వాఁడు మొదలు కూలివానివఱకు సంతుష్టితో నుండునది. సంక్రాంతి పండుగ దినముననే సున్నపుపూఁతలతో కావిపోఁతలతో పసుపుకుంకుమలతోఁ బచ్చనితోరణములతో నతిరమణీయరంగవల్లులతో ప్రతి గృహము నెక్కుడు శోభాయమానముగ నుండునట్లు చేయునది సంక్రాంతిపండుగ; భాగ్యవంతునిమొదలు బడుగువానివఱకు సంతుష్ట హృదయముతో సమున్నతోత్సాహముతో నాచరించునది సంక్రాంతిపండుగ. ప్రకృతిలక్ష్మియొక్క యనూనసౌభాగ్యము ననుపమాన సౌందర్యమును గనులారఁ జూచి యానందించు శుభదినము సంక్రాంతిపండుగ; ఈ పండువు సౌభాగ్యము బస్తీలలోకన్న పల్లెటూరులలో నెక్కువగఁ గాన్పించును. గృహములన్నియు కళకళలాడుచున్నవి. ప్రజలెల్ల రుత్సాహముతో నున్నారు. ఏదెసఁ జూచినఁ బండుగసొంపు గానవచ్చుచున్నది కాని మన రామలక్ష్మి కుటీరముమాత్ర మెప్పటివలెనే యున్నది. ఆ కప్పుపోయిన గుడిసెయే! ఆ జీర్ణచేలములే! ఎట్టి మార్పులేదు. ఉదయము తొమ్మిదిగంటలైనది. రామలక్ష్మి రాట్నమును త్రిప్పుకొనుచున్నది. చిన్నవాఁడగు రంగఁడు తల్లిమీఁదపడి నానుకొని "అమ్మా నాకుఁ గ్రొత్తచొక్కా కుట్టించవటే? మనయింట్లో పండుగచేయవటే," యని మారాము చేయుచున్నాఁడు "రంగ నాన్నా! రాట్నము కదపరాదు" మని రామలక్ష్మి వానిని బతిమాలుచున్నది. పిల్లఁడు వినఁడు. "ఏ పండుగకు అప్పచ్చులు చేయవు. క్రొత్తచొక్కాలు కుట్టించవు. అంపఱు కుట్టించుకొన్నా"రని రంగఁడు పెద్దపెట్టున యేడువ సాగినాఁడు. పాపము! రామలక్ష్మికి దుఃఖ మాగలేదు. పూర్వపుస్థితి యొక్కమారు జ్ఞప్తికి వచ్చినది. పెనుగాలికి మహాసముద్రమువోలె యామె హృదయము యొక్కమారు సంక్షోభించినది. సాగరతరంగములవలెఁ బొరలిపొరలివచ్చు దుఃఖమును ఆవేదనను ఆఁపుకొనలేకపోయినది. కన్నీరు కాల్వలు గట్ట రామలక్ష్మి యొక్కమాఱు కుమారు నాలింగనమొనర్చుకొని "నాయనా నే నేమిచేయుదును.? మీ రడుగవచ్చునప్పటికి నా చేతు లిట్లు తలక్రిందైనవి. అయ్యో? మీతండ్రి జీవించియుండఁ బెద్ద దినమని తల్లిదండ్రుల పేర్పెట్టి ఈ పండుగనాఁ డెంతమంది బ్రాహ్మణులకు దక్షిణలు! ఎంతమంది బ్రాహ్మణులకు వస్త్రదానము! ఎంతమంది బీదల కన్నసంతర్పణ! ఎంతమంది బీదలకు వస్త్రబహుమానము! పొరుగూళ్లనుండిగూడ మీతండ్రి యిచ్చు సంభావన కాశపడి బ్రాహ్మణులు గుంపులుగ వచ్చెడివారు. ఆ బ్రాహ్మణాశీర్వాదఫల మేమయ్యెనో? ఆ వస్త్రదానఫల మేమయ్యెనో? ఆ యన్నదానఫల మేమయ్యెనో? ఆ ఘనదానఫల మేమయ్యెనో? ఆ నెఱదాత బిడ్డలకు నేఁడొక్క చొక్కాగుడ్డలేదు; ఒక్క అప్పచ్చిముక్కలేదు; ఆ మహారాజు పుట్టుభోగి; కావుననే యాయన కట్లు జరిగిపోయినది. దారిద్ర్య మాయన యనుభవించునేమో యనియే భగవంతుఁడాయనను చిటికెలోఁ దీసికొనిపోయినాఁడు. మంచివాని చావు మరణకాలమందుఁ దెలియు నన్నట్లు మరణమే యా యుత్తమపురుషుని యోగ్యతను వెల్లడింపుచున్నది. ఆ బంగారుఁగని నిర్భాగ్యుల మగు మనకు దక్కునా? నాయనా! పూఁటకు గంజిలేనిమనకుఁ బిండివంటలు క్రొత్తవస్త్రములు యేరీతి వచ్చు"నని రామలక్ష్మి పెద్దపెట్టున విలపించెను. తల్లితోపాటు రంగఁడుగూడ విలపించెను. పాప మాతల్లిబిడ్డల నూరడించువా రెవ్వరు!